ప్రజాశక్తి

ఆదివారం 23 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ప్రయాణ ప్రయాస

- ఆర్టీసీ బస్సు సర్వీసులు సరిపోక ఇబ్బందులు
- స్త్రీశక్తి పథకం అమలులో తొలగని లోపాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం (స్త్రీశక్తి పథకం) ప్రారంభించి దాదాపు 100 రోజులు పూర్తయింది. ఈ పథకం అమలుపై మహిళలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఉద్యోగ వర్గాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కేవలం 650 బస్సులు మాత్రమే ఉన్నాయి. వీటిల్లో 250 వరకు అద్దె బస్సులు. కొన్నేళ్లుగా ఆర్‌టిసికి కొత్త బస్సులు కొనుగోలు చేయకపోవడంతో చాలినన్ని బస్సులు ఏర్పాటు చేయకుండా ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల రోజు వారీగా కార్యాలయాలకు వెళ్లే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం బస్సు ఎక్కేందుకు తమకు ఖాళీ దొరకడం లేదని మహిళా ఉద్యోగులు వాపోతున్నారు. వీరితోపాటు పురుష ఉద్యోగుల పరిస్థితి కూడా దాదాపుగా ఇంతే ఉంది. కొన్ని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ రవాణ సౌకర్యం లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసరంగా వెళ్లాల్సిన మహిళలు బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో మహిళలకు ఉచిత ప్రయాణానికి స్త్రీశక్తి పథకం ద్వారా అనుమతించారు. కానీ జిల్లాలో బస్సులు, రోజువారీ బస్సు ట్రిప్పులు పెంచడం లేదు. ఉచిత ప్రయాణం అమలు చేసిన తరువాత బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో బస్సులో సగటున 40 నుంచి 50 మంది ప్రయాణించే వారు. ఈ పథకం అమలు తరువాత 90 ▶ 2లో

నరసరావుపేటలో నిరసన

బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లు

- కార్మిక, ప్రజా సంఘాల నిరసన
- అమలుకు ఇచ్చిన జీవో ప్రతుల దహనం

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

లేబర్ కోడ్‌ల ఆమలును వ్యతిరేకిస్తూ సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో శనివారం గుంటూరులోని హిమని సెంటర్‌లో జీవో కాపీలను దహనం చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని బస్టాండ్ వద్దా ప్రతులను దహనం చేశారు. గుంటూరులో సిఐటియు నగర కన్వీనర్ బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన నిరసనలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఇప్పటికే చట్టాలు అమలుకాక హక్కులు హరిస్తున్న నేపథ్యంలో లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులు మరింత కట్టుబానిసలుగా మారతారన్నారు. పనిగంటలు పెరుగుతాయని, కార్మిక సంఘాలపై నిషేధం వంటి నియంతృత్వ ధోరణి పెరుగుతుందని చెప్పారు. తక్షణమే లేబర్ కోడ్‌ల అమలు నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ కె.శ్రీనివాసరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్, ఎం.హనుమంతరావు, మెడికల్ రిప్స్ నాయకులు సలీం పాల్గొన్నారు. ఆటో నగర్‌లో ▶ 2లో

నిర్మాణ కొలతలను పరిశీలిస్తున్న కమిషనర్

టౌన్‌ప్లానింగ్ అధికారులకు షోకాజులు

ప్రజాశక్తి-గుంటూరు

నిర్దేశిత అనుమతి మేరకే నిర్మాణాలు జరగాలని, రాజేంద్ర నగర్‌లో సెట్ బ్యాక్ డీవియేషన్ ఉన్న భవనానికి మార్ట్‌గేజ్ విడుదలకు సిఫార్స్ చేసిన టిపిబిఒ, ఎసిపి, డిసిపి, సిపిలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. రాజేంద్రనగర్, ఉద్యోగనగర్, సాయిబాబా రోడ్, శాంతి నగర్, పొత్తూరు తదితర ప్రాంతాల్లో కమిషనర్ శనివారం పర్యటించారు. ఒసి, మార్ట్ గేజ్‌ల కోసం దరఖాస్తులను, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించారు. బహుళంతస్తు భవనాలు జిఎంసి నుండి తీసుకున్న ప్లాన్ మేరకే నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. నిర్మాణ సమయంలోనే పర్యవేక్షించాలని పట్టణ ప్రణాళిక శాఖ కార్యదర్శులు, అధికారులకు పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. రాజేంద్ర నగర్‌లోని ఓ బహుళ అంతస్తు భవనానికి మార్ట్ గేజ్ విడుదల కోసం తమకు సిఫార్స్ చేసేప్పుడు క్షేత్ర స్థాయిలోని సెట్‌బ్యాక్, ప్లాన్ మేరకు నిర్మాణం వంటి కీలక అంశాలు పరిగణలోకి తీసుకోపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, సంబంధిత అధికారులందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సాయిబాబా రోడ్ శాంతి నగర్‌లో డ్రెయిన్ నిర్మాణ పనులపై స్థానికుల ఫిర్యాదు మేరకు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులు తమకు వివరాలు ఇవ్వాలని, భాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పర్యటనలో డిఈఈ రమేష్‌బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్చి 16 నుండి పది పరీక్షలు

- ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు
- విద్యార్థుల వివరాల్లో తప్పుల సవరణకు అవకాశం : పల్నాడు డిఇఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైనట్లు పల్నాడు జిల్లా విద్యాశాఖాదికారి ఎల్.చంద్రకళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షలుంటాయని, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటలకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ -1, 18న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న ఫిజిక్స్, 28న బయాలజీ, 30న సోషల్, 31న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ -2, ఏప్రిల్ 1న ఎస్‌ఎస్‌సి ఒకేషనల్ కోర్స్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు తమ వివరాలు పాఠశాల రికార్డులు ఉన్నాయో లేదో యుడైస్ వెబ్‌సైట్లో సరిచూసుకోవాలని డిఇఒ సూచించారు. తప్పులకు ఆస్కారం లేకుండా ప్రధానోపాధ్యాయులకు తెలియపరిస్తే అప్లోడ్ చేస్తారని పేర్కొన్నారు. ఒకవేళ విద్యార్థుల వివరాలు తప్పులు నమోదైతే ఆధార్ కార్డు సరిచేసుకొని, అపార్ ఐడీ, యుడైస్ వెబ్‌సైట్లో తప్పులు సరి చేసుకోవడానికి పాఠశాల విద్యాశాఖ అవకాశం కల్పించినట్లు తెలిపారు. పరీక్షల అనంతరం తప్పులు సరి చేసుకోవడానికి అవకాశం ఉండదని, ముందుగానే జాగ్రత్త పడాలని సూచించారు. పరీక్ష ఫీజును సకాలంలో చెల్లించాలని, ఎక్కువ ఫీజు వసూలు చేసే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్లైన్ ద్వారా మాత్రమే డబ్బులు www.bse.ap.gov.in పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే ఫీజులు చెల్లించాలని స్పష్టం చేశారు.



గుంటూరులో ప్రతుల దహనం

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

యువజనోత్సవాల ప్రారంభంలో వక్తలు

జానపద నృత్య ప్రదర్శనలో విద్యార్థులు

8లో

ఐడిపిఎస్‌లో ఘనంగా ఎన్‌సిసి డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కేశానుపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (ఐడిపిఎస్)లో శనివారం ఎన్‌సిసి డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీరాల నుండి 23వ ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్ పార్వర్, సుబేదర్ రణధీర్‌సింగ్, బిహెచ్ఎం పి.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా విద్యార్థుల్లో క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, దేశభక్తి, విలువలు పెంపొందుతాయని చెప్పారు. యువతలో దేశ సేవ పట్ల అవగాహన పెంపొందించడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్ల పరేడ్, కవాతు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నాగోతు సవిత, ప్రిన్సిపాల్ రేఖా పులేకర్, ఎన్‌సిసి కేర్‌టేకర్ ఎం.భూపతి పాల్గొన్నారు.

ఘనంగా భాష్యం నవీన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అమరావతి

టిడిపి నాయకులు భాష్యం నవీన్ పుట్టినరోజు సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు శనివారం వేడుకలు నిర్వహించారు. అమరావతితోపాటు ధరణికోట, ముత్తయపాలెం గ్రామ నాయకులు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కామిరెడ్డి నవీన్, నగేష్, కట్ట రామకృష్ణ పాల్గొన్నారు.

రూ.15 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు

ప్రజాశక్తి - రెంటచింతల : రహదారులు గ్రామాల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయని మాజీ వైస్ ఎంపిపి గొంటు సుమంత్‌రెడ్డి అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో రూ.15 లక్షల ఉపాధి హామీ నిధులతో వేయనున్న సిసి రోడ్డుకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పిహెచ్సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బొడపాటి రామకృష్ణ, టి.జోసఫ్‌రెడ్డి, ఓరుగంటి ఇన్నారెడ్డి, మొండెద్దు చినశౌరెడ్డి, పాస్టర్ ఐజాక్, జ్ఞానయ్య, దానయ్య, శిల్వరాజు, మల్లయ్య, థామస్, సామ్యేలు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను లాలాపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. లాలాపేట పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి షేక్ అబ్దుల్ అజీజ్, సీఐ శివప్రసాద్ వివరాలను మీడియాకు వెల్లడించారు.స్థానిక బ్రహ్మానంద రెడ్డి స్టేడియం వద్ద ఉన్న కోడిగుడ్డు సత్రం వద్ద ఉన్న షాపులో గంజాయి కలిగి ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. షేక్ ఖాజామీయా, షేక్ మస్తాన్, షేక్ మహబూబ్ సుభాని, గన్నవరపు తేజ అనే నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక కిలో 800 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటుగా గంజాయి సేవిస్తున్న ఎనిమిది మందిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. పూర్తిగా దర్యాప్తు అనంతరం ఇంకెక్కడైనా విక్రయిస్తున్నారా... ఎంతమంది గంజాయి కొనుగోలు చేస్తున్నారా అనే అంశంలో పరిశీలిస్తామని తెలిపారు. లాలాపేట ఎస్సై అనిల్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిఎసిఎస్‌లో రూ.11 కోట్ల కుంభకోణం

సిఇఒ రమేష్‌బాబుపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో భారీ అవినీతి వెలుగు చూసింది. రైతుల పేర్లపై ఉన్న సుమారు రూ.11 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లకు నకిలీ రసీదులు జారీచేసి వారికి అందజేసిన విషయం బయటపడింది. ఈ కుంభకోణం గత ఆగస్టు 14న వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ మంగళగిరి బ్రాంచ్‌లో అనుమానాస్పద లావాదేవీలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పిఎసిఎస్ సీఈఓ రమేష్‌బాబు విచారణ చేశారు. మంగళగిరి పిఎసిఎస్‌కు సంబంధించిన రూ.కోటి 94 లక్షలు అక్రమంగా వినియోగించినట్లు నిర్ధారణకు వచ్చినట్లు బ్యాంకు వర్గాలు తెలిపాయి. ఇందులో రమేష్‌బాబు రూ.68 లక్షలు వడ్డీలతో కలిపి తిరిగి చెల్లించినట్లు సమాచారం. సిఇఒకు మంగళగిరి జిడిసిసి బ్యాంక్ మేనేజర్‌గా చేసిన వ్యక్తి సహకారంతో అధికారులు ఈ కుంభకోణానికి పాల్పడినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళగిరి పిఎసిఎస్ పాలకవర్గం గతవారం సమావేశమై రమేష్‌బాబుపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని తీర్మానించింది. కురగల్లు పిఎసిఎస్ పాలకవర్గం కూడా ప్రత్యేకంగా సమావేశమై రమేష్‌బాబుపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రైతుల డిపాజిట్లు మాయమైన ఈ భారీ కుంభకోణం ప్రాంతంలో కలకలం రేపింది. పోలీసు విచారణ కొనసాగుతోంది.

మంగళగిరి పోలీస్‌స్టేషన్ వద్ద రైతులు

మంగళగిరిలోని జిడిసిసి బ్యాంకు మంగళగిరి బ్రాంచ్

బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

సిఐటియు ఆధ్వర్యంలో అల్యూమినియం వర్కర్ల జీఓ కాపీలు దహనం చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి సి హెచ్.శ్రీనివాసరావు, వర్కర్లు పాల్గొన్నారు. నరసరావుపేటలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులునాయక్ మాట్లాడుతూ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌ల అమలు కార్మిక వర్గంపై తీవ్రమైన దాడిగా చెప్పారు. 29 చట్టాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ అనుకూల విధానాల అమలును కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని విమర్శించారు. వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లు అమలు చేయడంతో కార్మికులలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కార్మిక సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మోడీ మొండిగా వ్యవహరించడం తగదన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు చట్ట పరిధిలో లభించే బోనస్, ఇంటి అద్దె అలవెన్స్, రవాణా భత్యం, కమిషన్ తదితర ప్రయోజనాలు కోల్పోవడంతో పాటు ఉద్యోగ భద్రత ఉండదన్నారు. కార్మిక కోడ్‌లను రూపొందించే సమయంలో కార్మిక సంఘాలతో చర్చించకుండా పూర్తిగా ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాల అనుకూల నిర్ణయాలతో రూపొందించారని మండిపడ్డారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్, డి.శివకుమారి, కె.రామారావు, సుభాష్ చంద్రబోస్, ఎఐటియుసి నాయకులు కాసా రాంబాబు, అంజిరెడ్డి, రంగయ్య, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు పాల్గొన్నారు.

గ్రాండ్‌పేరెంట్స్ పర్యవేక్షణలో పెరిగితే నైతిక విలువలు : ఫాతిమా మరెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక ఫాతిమా పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా సిఐ ప్రసాద్, విశ్రాంత హెచ్ఎం ఎంబి చిన్నమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వై.ఫాతిమామరెడ్డి మాట్లాడుతూ తాతలు, నాన్నమ్మ, అమ్మమ్మల పర్యవేక్షణలో పెరిగిన పిల్లలకు విలువలు, ప్రేమ ప్రాముఖ్యత తెలుస్తుందని, కుటుంబ విలువలు, బాంధవ్యాలు తెలియాలంటే పెద్దవాళ్ల సంరక్షణలో పిల్లల్ని పెంచాలని అన్నారు. వారి సలహాలు, సూచనలను పాటిస్తే క్రమశిక్షణ, అనుబంధాలు అలవడతాయని చెప్పారు. ఈ సందర్భంగా గ్రాండ్ పేరెంట్స్‌కు పోటీలు నిర్వహించి బహుమతులను మనవళ్లు, మనవరాళ్లతో ప్రదానం చేయించారు. హెచ్ఎం శౌరి స్టేఫిస్టార్ పాల్గొన్నారు.

క్లస్టర్ విధానంలో సాగుతో లాభాలు : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు ప్రాంతాలను బట్టి క్లస్టర్ విధానంలో పంటలు సాగు చేయడం ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీలకు శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. 11 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎఫ్.పి.ఓ రైతులకు మునగ విత్తనాలు, సంక్షేమ హాస్టళ్లకు కంప్యూటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక పంట ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వరకు అన్నీ ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉండటం వల్ల రైతులకు, వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఎఫ్ పీఓ రైతులకు మునగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రాయితీ రుణాలు మంజూరు చేయిస్తామన్నారు. విత్తనాల పంపిణీతో సరిపెట్టడం కాకుండా దీర్ఘకాలం రైతులకు ఆదాయాన్నిచ్చే వనరుగా మునగ సాగును అభివృద్ధి చేసేలా శిక్షణివ్వాలని వ్యవసాయాధికార్లను ఆదేశించారు.

హాస్టళ్లకు కంప్యూటర్లు, దుప్పట్ల పంపిణీ

ఇన్ఫోసిస్ అందజేసిన సిఎస్ఆర్ నిధులతో కంప్యూటర్లు, దుప్పట్లను సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కలెక్టర్ పంపిణీ చేశారు. వీటితో విద్యార్థులకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోర్, డీఆర్వో మురళి, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని గోలి సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. కాటోజి పరిపూర్ణాచారి (30)ని ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొనడంతో కిందపడి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. రెండు వాహనాలపై ఉన్న మరో ముగ్గురికి కూడా గాయాలవడంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్సకోసం నరసరావుపేట పంపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రయాణ ప్రయాస

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 100 మంది వరకు ప్రయాణిస్తున్నారు. అంతేగాక ఎక్కువ మంది ప్రయాణికుల వల్ల ఆర్‌టిసి ఉద్యోగులు సమయపాలన కూడా పాటించలేకపోతున్నారు. బస్సులు చాలినన్ని లేకుండా ఉచిత బస్సును అమలు చేయడంపై ఇతర వర్గాల్లో కూడా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మహిళా ప్రయాణికులు కూడా పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా లేరు. కొన్ని మండలాలు, పట్టణాల్లో ఉన్న బస్సు సర్వీసులను గణనీయంగా తగ్గిస్తున్నారు. చాలా మండల కేంద్రాలకు కూడా రాత్రి 9 దాటితే బస్సులు లేవు. దీంతో మహిళలు కూడా సకాలంలో బస్సులు రాక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కొన్ని మార్గాల్లో అయితే ఉదయం ఒకటి, సాయంత్రం ఒక సర్వీసు మాత్రమే అమలు చేయడం వల్ల ఆటోలను ఆశ్రయించకతప్పడం లేదని మహిళలు వాపోతున్నారు.

ప్రధానంగా గుంటూరు-తెనాలి, పర్చూరు, పెదనందిపాడు, తాడికొండ, తుళ్లూరు, అమరావతి ప్రాంతానికి వెళ్లి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు

పడుతున్నారు. గుంటూరు నుంచి సత్తెనపల్లి, పెదకూరపాడు, అచ్చంపేట, క్రోసూరు బస్సులు లేక అసౌకర్యానికి గురవుతున్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం వల్ల తాడికొండ, పెదకూరపాడు నియోజకవర్గాలకు చెందిన 50 గ్రామాల ప్రజలు ఆర్‌టిసి బస్సులు గుంటూరు నగరంలోకి అనుమతించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరితో పాటు నిత్యం రాజధానికి వెళ్లే హైకోర్టు, సచివాయలం ఉద్యోగులు రాకపోకలకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు, అచ్చంపేట, తాడికొండ, తుళ్లూరు, గుంటూరు రూరల్‌కు చెందిన దాదాపు 50 గ్రామాలకు చెందిన ప్రజలు అమరావతి రోడ్డు మీదుగా గుంటూరు వచ్చినా ఆర్‌టిసి బస్సులను గుంటూరు నగరంలోకి రానివ్వకుండా గోరంట్ల నుంచి ఇన్నర్‌రింగ్ రోడ్డు రెడ్డిపాలెం,ఆటోనగర్ మీదుగా ఆర్‌టిసి బస్టాండ్‌కు బస్సులను మళ్లిస్తున్నారు. వీరితో పాటు సచివాలయం, హైకోర్టులో కూడా ఉద్యోగాలు చేసి సాయంత్రం కల్లా గుంటూరు చేరుకుంటారు. అయితే పోలీసు అధికారులు దీంతో గుంటూరు నగరంలోకి రావాల్సిన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వీరంతా గోరంట్ల చిల్లీస్ జంక్షన్‌లో దిగి ఆటోల్లో గుంటూరు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే రెండు, మూడు ఆటోలు మారాల్సి వస్తుంది. అంతేగాక ఇటీవల ఆటో ఛార్జీలను కూడా పెంచారు. గుంటూరులోకి రావాలంటే మళ్లీ రూ.50 నుంచి రూ.100 ఆటోలకు వెచ్చించాల్సి వస్తోంది. దీంతో స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వీరికి ఉపయోగపడటం లేదు.

మహిళపై హత్యాయత్నం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో మహిళపై జరిగిన హత్యాయత్నం ఘటనపై పట్టణ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటన స్థలాన్ని ఒన్ టౌన్ సిఐ మల్లికార్జున రావు, డిఎస్పి బి.జనార్ధనరావు పరిశీలించారు. డిఎస్పి వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక చిన రావూరు రైస్ కాలనీకి చెందిన కందుకూరి ఉష కూరగాయల వ్యాపారం చేస్తోంది. భర్తతో విభేదించి ఒంటరిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆమెకు హోటల్ కార్మికుడు విజయ్‌తో పరిచయం కావడంతో సహజీవనం చేస్తున్నారు. ఉష మరొకరితో మాట్లాడుతోందన్న అనుమానంతో శనివారం తెల్లవారుజామున ఆమెతో విజయ్ గొడవపడ్డాడు. కత్తితో విచక్షణా రహితంగా దాడి చేసి పరారయ్యాడు. గమనించిన స్థానికులు ఆమెను తెనాలి వైద్యశాలకు తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. అయితే గతంలో వీరు నందిగామలో ఉన్న సమయంలోనూ ఉషతో సన్నిహితంగా ఉంటున్నాడన్న కారణంగా అక్కడా ఓ వ్యక్తిని విజయ్ హత్య చేశాడని, ఆ కేసులోనూ నిందితుడుగా ఉన్నట్లు డిఎస్పి పోలీసులు తెలిపారు.

భార్య హత్య చేసిన భర్త అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వివాహేతర సంబంధం వల్ల భార్యను హత్య చేసిన భర్తను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో డీఎస్పీ మురళీకృష్ణ వివరాలు వెల్లడించారు. పిఠాపురం వాసి కిలిమి శివశంకర్ రెడ్డి, విజయవాడ పెనమలూరుకు చెందిన శివపార్వతి ప్రేమ వివాహం చేసుకున్నారు. పిఠాపురంలో కొంతకాలం, అనంతరం విజయవాడలో కాపురం ఉంటూ స్వీట్ షాప్‌లో నడిపేవారు. వ్యాపారంలో నష్టం రావడంతో తాత్కాలికంగా ప్రాంతం మార్చుకున్న ఈ దంపతుల మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. శివపార్వతికి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్లు శంకర్‌రెడ్డి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎర్రబాలెం గ్రామానికి చేరుకున్న శంకర్‌రెడ్డి, ఆమె గురించి విచారించి అనుమానం నిజమని నమ్మాడని పోలీసులు తెలిపారు. ఈ కోపంతో నాలుగు రోజుల కిందట ఎర్రబాలెం ప్రాంతంలో శివపార్వతిని గొంతునులిమి హత్య చేసి పరారయ్యాడు. ఈ విషయంపై మృతురాలి అన్న ఫిర్యాదు ఆధారంగా రూరల్ ఎస్సై వెంకట్ దర్యాప్తు ప్రారంభించి, గ్రామీణ సీఐ పర్యవేక్షణలో నిందితుడు శంకర్ రెడ్డిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి సిహెచ్ మురళీకృష్ణ వెల్లడించారు.

హత్య కేసులో నలుగురు అరెస్టు

నిందితుల్లో ఇద్దరు మైనర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్వల్ప వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడి హతమార్చిన కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు నరసరావుపేట డిఎస్.పి ఎం. హనుమంతరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ మృతుడు ఈపూరు మండలం అంగలూరు గ్రామానికి చెందిన అచ్చుకట్ల రాంబాబు ఈ నెల 10న వినుకొండ పట్టణంలో నిందితులు ఓ మద్యం షాపు వద్ద ఉండగా, దారిన పోతూ ఉమ్మి వేశాడని దాంతో తమను చూసే ఉమ్మి వేసినట్లు నిందితులు భావించి వాగ్వాదానికి దిగారన్నారు. ఈ నేపథ్యంలో మృతుడు రాంబాబు నిందితులలో ఒకరిపై ఓ దెబ్బ వేయడంతో నలుగురు నిందితులు రాంబాబుపై విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. తీవ్ర గాయాలు పాలైన రాంబాబు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 13న మృతి చెందాడని తెలిపారు. నిందితులు కొట్టిన దెబ్బలు గుండె, లివర్ లపై తగలడంతో మతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఘటనకు సంబంధించి సిసి ఫుటేజ్ సహాయంతో నిందితులను శనివారం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులలో ఇద్దరు మైనర్లు కూడా ఉన్నారని వారిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో వినుకొండ పట్టణ సిఐ బి.ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పి మురళీకృష్ణ

ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

ఐదుగురు అరెస్టు - రూ.6.30 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ పరిధిలో క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. శనివారం మంగళగిరి గ్రామీణ సర్కిల్ ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు.. ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చిన్న కాకాని ప్రాంతంలోని ఎన్ఆర్ఐ హాస్పటల్ వెనుక ఎస్వీఎన్ రెసిడెన్సీ అపార్టుమెంట్సులోని ఒక ప్లాట్‌లో క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ జరుగుతోందని గుర్తించిన పోలీసులు దాడులు నిర్వహించారు. అక్కడి నుంచి కొక్కిలిగడ్డ ఏసన్నను అదుపులోకి తీసుకోగా, బాలు, ప్రవీణ్, సూర్య పారిపోయారు. వారిని శుక్రవారం ఎన్ఆర్ఐ జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఇందుకూరి బాలకృష్ణ రాజు, కొక్కిలిగడ్డ ఏసన్న, మనోహర్, ప్రవీణ్, సూర్య ప్రకాశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6,30,000 నగదు, ఐదు ల్యాప్‌టాప్‌లు, 32 మొబైల్ ఫోన్లు, 22 బ్యాంక్ పాస్‌బుక్స్, 11 చెక్‌బుక్స్, 30 ఏటీఎం కార్డులుతో పాటు పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ మురళీకష్ణ తెలిపారు. ప్రధాన నిందితుడు మనోహర్ ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు కావడంతోఅక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను ప్రారంభించినట్లు విచారణలో తెలిసిందని ఆయన వెల్లడించారు. ఇందుకోసం తెలియని వ్యక్తుల ఆధార్ కార్డులపై సిమ్ కార్డులు, 30 బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసినట్లు తెలిపారు. ఈ గుంపు క్రికెట్ మ్యాచ్‌ల్లో బెట్టింగ్ పెడితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించి కష్టమర్లను మోసగించేదని చెప్పారు. డిపాజిట్లు, విత్‌డ్రాలు, అకౌంట్ బ్యాలెన్స్ వంటి కార్యకలాపాలను నిందితులు కలిసి నిర్వహించినట్లు వివరించారు. ఆన్లైన్ బెట్టింగ్‌లలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ఇటువంటి మోసపూరిత వ్యవహారాలను నిర్మూలించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ మురళీకృష్ణ స్పష్టం చేశారు. సమావేశంలో గ్రామీణ సీఐ ఏవి బ్రహ్మం, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్, కే అంకమ్మరావు, జి శ్రీనివాసరావు ఉన్నారు.

హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాల సమీపం లోని రక్షిత మంచినీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్స్ ను మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పలనాయుడు శనివారం పరిశీలించారు. క్లీనింగ్, మోటార్ల సామర్థ్యం, పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, హాజరుపరిశీలించారు.ఆయనవెంటమున్సిపల్‌సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తెనాలి

విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఆటో నగర్, కఠెవరం, సోమ సుందరపాలెం, తేలప్రోలు, కంచర్లపాలెం ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డిఇఇబి.అశోక్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడు గ్రామానికి చెందిన వివాహిత షేక్ మీరాబి (38) మృతి చెందినట్లు శనివారం ఉదయం భర్త గమనించాడు. పోలీసుల వివరాల మేరకు గుంటూరుకు చెందిన మీరాబికు రేవేంద్రపాడు గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరాతో 14 సంవత్సరాల కిందట వివాహమైంది. వీరికి అబ్బాయి, అమ్మాయి ఇద్దరు పిల్లలున్నారు. సంవత్సరం నుంచి కుటుంబ కలహాల నేపథ్యంలో మీరాబి గుంటూరులోని పుట్టింటిలో ఉంటోంది. పిల్లలు ఇద్దరు అక్కడే చదువుకుంటున్నారు. నెల రోజుల కిందట భర్త గుంటూరులోని భార్య దగ్గరికి వెళ్ళాడు. అప్పుడు నుండి ఇరువురు సఖ్యంగానే ఉంటున్నారు. పది రోజుల కిందట ఆమె రేవేంద్రపాడుకు వచ్చింది. ఇరువురు అద్దె ఇంట్లో ఉంటున్నారు. శనివారం ఉదయం నిద్ర లేచిన భర్త భార్యను లేపడంతో ఆమె లేవలేదు. దీనితో ఆమె మరణించి నట్లు తెలుసుకున్న భర్త చరవాణి ద్వారా ఆమె తల్లి షేక్ మస్తాన్ బికి తెలిపాడు. మీరబి కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడు తున్నట్లు స్థానికులు తెలిపారు. తల్లి నేరుగా దుగ్గిరాల పోలీస్ స్టేషనుకు వెళ్లి తన కూతురు మరణంపై అనుమానాలున్నాయని ఫిర్యాదు చేసింది. పోలీసులతో కలిసి రేవేంద్రపాడుకు వచ్చినది. పోలీసులు మతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి భర్తను విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషనుకు తీసుకొచ్చారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని జాన్ హాస్పర్ కాలనీలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సమీపంలో గంజాయిని చిన్న పొట్లాలుగా చేసి విక్రయించడానికి సిద్ధంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు సీఐ టి.పి నారాయణ స్వామి తెలియజేశారు. సిఐ మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు తమ కాని స్టేబుళ్ల గంజాయిని విక్రయించడానికి సిద్ధపడుతున్న ఇంటూరి కిరణ్ అలియాస్ గబ్బర్ సింగ్, షేక్ సునీర్ బాష, అలియాస్ బాష నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. అరెస్టు అయిన ఇద్దరు నిందితులపై గతంలో పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న నూతలపాటి శ్రీనివాసరావు,రామకృష్ణను అభినందించారు.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

IA No; 369/2025, in Os No; 320/2020

Between;

అల్లాటిపల్లి వెంకటరెడ్డి (Died) మరియు ఇతరులు ... వాది/పిటిషనర్

V/S

పిచ్చపాటి శేషమ్మ మరియు ఇతరులు ... ప్రతివాది/రెస్పాండెంట్

రెస్పాండెంట్ నెం.5) పిచ్చపాటి శ్రీనివాస రెడ్డి S/o సీతారామిరెడ్డి, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామం, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెం.వాజ్యంలో ఇందలి పిటిషనర్ మీపై భూ వివాదం సంబంధిత దావా దాఖలు చేయగా శ్రీ కోర్ట్ వారు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా ఇందలి ప్రతివాది/రెస్పాండెంట్ అయిన మీకు దావా సమన్లు/నోటీసులు పంపించినను మీరు తీసుకొనకక కాలయాపన చేయుచున్నందున శ్రీ పై కోర్టు వారు ఇందలి ప్రతివాది అయిన మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు ఆర్డర్ చేసి ఉన్నారు. కావున ప్రతివాది అయిన మీకు ది.25-11-2025న వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 ని.లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా ది. 25-11-2025

ఇట్లు
జి.వి.ఎస్ ప్రసాద్,
ఎన్.వి నాగరాజు,
న్యాయవాదులు
అరండల్ పేట, నరసరావుపేట.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
గౌరవనీయులైన శ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి.నెం.71/2023

Between :

ఎనిమిరెడ్డి రామిరెడ్డి .... వాది

వర్సెస్

కాసు లింగారెడ్డి మరియు ఇతరులు .... ప్రతివాదులు

ఆర్25) దాసరిపల్లి లక్ష్మీరెడ్డి తండ్రి : కృష్ణారెడ్డి, 33 సం॥లు డోర్ నెం.60-12-686, పాత గుంటూరు, గుంటూరు జిల్లా. సెల్ నెం. 8427451334 ...25వ రెస్పాండెంట్

సదరు పై నెంబరు ఐ.పి. లోని పిటీషనరు తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని ఇందలి ప్రతివాదులపై ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో 25 వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా అనేక పర్యాయములు నోటీసులు పంపినను, మీరు తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టువారు **ది. 05-12-2025** వ తేదీకి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు **ఉ॥ 10-30 ని॥ లకు,** మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారాగాని హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలసినది. లేనియెడల, మీ పరోక్షమందు, విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది. 05-12-2025

నరసరావుపేట,
తేది. 23-11-2025 **ఇట్లు**

శ్రీ యం. బాలసత్యనారాయరెడ్డి, శ్రీ పి. రవిశంకర్,
వాది తరుపు న్యాయవాదులు,
నరసరావుపేట.
సెల్ నెం.9000459359, 7989317577

CHANGE OF NAME

I, SYED BAJI MASTAN SHAREEF S/o SAIDANI, R/o. Door No. 15-6-4/1, Panasathota, Narasaraopet Town and Mandal, Palnadu District, A.P.- 522601, My Passport Bearing No. AF909618 My Name Was Entered as "SAYYAD BAJI MASTAN SHARIF(Old Name). my actual & Correct name is "**SYED BAJI MASTAN SHAREEF**"(New Name as per Aadhar) the both name " belong to my name.

డాక్యుమెంట్లు పోయినవి

లింగాల సీతయ్య తండ్రి లింగాల వెంకటేశ్వర్లు కరాలపాడు గ్రామం పిడుగురాళ్ల మండలం కు చెందిన నా యొక్క డాక్యుమెంట్ నెంబర్ 381/2025 పిడుగురాళ్ల సబ్ రిజిస్టర్ వారిచే రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ 15-11-2025 తేదీన కరాలపాడు గ్రామం నుండి పిడుగురాళ్ల సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికినయెడల 9948244056 నెంబర్ కు సంప్రదించగలరు.

CHENNUPATI INDO-AMERICAN SCHOOL OF PHARMACY
(Affiliated to Acharya Nagarjuna University, Approved by PCI)
Jonnalagadda, Narasaraopet-522 601 Palnadu Dist.,
Ph: 8977023025, 8977023026, 8977023027, 8977023029

ADMISSION NOTIFICATION FOR CATAGORY-B & SPOT ADMISSIONS-2025-26

Applications are invited from eligible candidates for the academic year 2025-2026 under CAT-B & SPOT admissions:

- B PHARAMACY (24-11-2025)
- PHARAMA D (24-11-2025)
- M PHARAMACY (24-11-2025)
- DIPLOMA IN PHARAMACY (20.11.2025)

Eligible candidates may submit their relevant certificates in to the college office as per the APPGCET-2025, APEAPCET-2025 and APECET-2025 guidelines.

Chennupati Satyanarayana
Secretary and Correspondent

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 247/2021

Between

ఇప్పల వీరాంజిరెడ్డి ......పిటీషనర్/ వాది

Vs

ఇప్పల వీరమ్మ (Died) LRS ఇప్పల మల్లేశ్వరమ్మ మరియు ఇతరులు ..... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

1. తాటిపర్తి బుల్లెమ్మ
W/o వెంకటేశ్వర రెడ్డి (3వ రెస్పాండెంటు)
2. మిర్ల అంజమ్మ
W/o లేటు అంజిరెడ్డి (4వ రెస్పాండెంటు)
3. ఇప్పల రామిరెడ్డి
S/o యల్ల మందారెడ్డి (5వ రెస్పాండెంటు)
4. ఇప్పల అంజిరెడ్డి
S/o యల్లమందారెడ్డి (6 వ రెస్పాండెంటు)
5 to 6 రెస్పాండెంట్లు R/o కూకట్లపల్లి గ్రామం, పోస్టు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి డిఎంసి
7. పమ్మి కోటేశ్వరమ్మ W/o అంజిరెడ్డి
R/o కొత్తపాలెం గ్రామం, పోస్టు నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా, నరసరావుపేట డి.ఎం.సి

పైనంబరు దావాను వాది దావా పరిహారమును పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ ప్రతివాదిగా చూపబడిన ఇప్పల వీరమ్మ దావా పెండింగులో ఉండగా చనిపోయినందున ఆమె వారసులైన మిమ్ములను I.A.No:693/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 4సి.పి.సి ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటిషనులో 3 to 7 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు అటులనే I.A. No :692/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాదికి వారసులను ఈ దావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్‌ను సెట్ -ఎసైడ్ చేయమని కోరుతూ వాది దాఖలు చేసిన ఈ పిటిషనులో 3 to 7 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు మరియు I.A.No:691/2023 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్టివ్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ - ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటిషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ పిటిషనులోను 3 to 7 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు ఈ విషయమై కోర్టు ద్వారా మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల27-12-2025వ తేది ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసియున్నందున పై కోర్టు వారు ఎదుట స్వయంగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి **ఇట్లు**
తేది : 22-11-2025 పంచాగ్నుల రమేష్
పిటిషనర్/ వాది తరుపు అడ్వకేట్
అద్దంకి బాపట్ల జిల్లా
సెల్ నెంబరు : 99487 88290

పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్‌గా మధుబాబు

ప్రజాశక్తి - దుర్గి

టిడిపి నాయకులు చిరుమామిళ్ల మధుబాబు పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి (పిఎయుడిఎ) చైర్మన్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం 11 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమించడంలో భాగంగా మధుబాబుకు పదవి దక్కింది. 2012 మాచర్ల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో మధుబాబు టిడిపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. అయితే 2024 ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపులో కీలకపాత్ర వహించారు. ఆయనకు పదవి దక్కడంపై టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

18,19 తేదీల్లో రైతు సంఘం జిల్లా మహాసభ

ప్రజాశక్తి - వినుకొండ

ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభ వచ్చేనెల 18, 19 తేదీల్లో వినుకొండలో జరుగుతాయని జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల్‌రావు తెలిపారు. శనివారం స్థానిక పుతుంబక వెంకటపతి భవన్లో శివరామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ విజయవాడ-ధర్మపురి గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వేలాది మంది రైతుల పక్షాన పోరాడ్డం వల్ల బాధిత రైతులకు 10 రెట్లు పరిహారం దక్కేలా చేశామన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజా సంఘాలతో కలిసి అనేక ఆందోళనలు చేశామని, అగ్రహారం భూముల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నామని చెప్పారు. కల్తీ ద్వారా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి పరిహారం వచ్చే విధంగా ఉద్యమించామన్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డుల కోసం ఉద్యమించి వేలాదిమందికి కార్డులు ఇప్పించామని, పంట రుణాలు మంజూరు చేయించామని అన్నారు. అనేక రైతు సమస్యలపై మరిన్ని పోరాటాలు చేసేందుకు కార్యాచరణ కోసం జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. శివరామకృష్ణ మాట్లాడుతూ 18న శివయ్య స్థూపం వద్ద బహిరంగ సభకు రైతులు తరలిరావాలన్నారు. సమావేశంలో సిహెచ్.సురేష్ కుమార్, ఆర్.మునివెంకటేశ్వర్లు, ఎస్.కోటిరెడ్డి, రామాంజి నాయక్, వై.సత్యనారాయణ, ఆశీర్వాదం, బి.వెంకటేశ్వరరావు, కె.హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో 25 నుండి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 25, 26, 27 తేదీల్లో తమ కళాశాలలో ఆచార్య నాగర్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు, యూనివర్శిటీ ఎంపికలు నిర్వహించనున్నట్లు కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబుతో కలిసి ఆవిష్కరించారు. పోటీలను ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పత్తిపాటి పుల్లారావు, ఎఎన్‌యు రెక్టార్ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ ప్రారంభిస్తారని తెలిపారు.

సత్తెనపల్లి

అమరావతి

లేబర్ కోడ్‌ల నోటిఫై ప్రతుల దహనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తేవడాన్ని సత్తెనపల్లి మున్సిపల్ కార్మికులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట లేబర్ కోర్టు అమలు ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ జె.రాజకుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల హక్కులపై దాడి చేస్తూనే ఉందని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు ప్రతికూలమైన నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందని విమర్శించారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో కార్మికుల కుటుంబాలు కూనారిల్లుతున్నాయని, తాజాగా లేబర్ కోడ్‌ల ఫలితంగా కార్మికుల జీవన పరిస్థితులు పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లవుతుందని అన్నారు. ఈ లేబర్ కోడ్‌ల అమలును నిరసిస్తూ 26న దేశవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.హరిపోతురాజు, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి పెద్ద వెంకయ్య, డేవిడ్ స్వామి, దుర్గమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో లేబర్ కోడ్‌ల నోటిఫై ప్రతులను దహనం చేయగా సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూరిబాబు మాట్లాడారు. కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చబూనుకున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పని భద్రత, కనీస వేతనాలు, సమ్మె హక్కు, మహిళలకు ప్రసూతి సెలవులు, 8 గంటల పని విధానం వంటివన్నీ ఇప్పుడు ప్రమాదంలో పడ్డాయని, యూనియన్ పెట్టుకునే అవకాశం కూడా కార్మికులకు లేకుండా పోతుందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని, లేబర్ కోడ్‌లను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రఫీ, ఎం.సుబ్రహ్మణ్యం, ఎస్.రాజ్‌కుమార్, జి.సతీష్, వెంకటేశ్వరరాజు, యెషయ్య, పి.వేదాంతం పాల్గొన్నారు.

పల్నాటి ఉత్సవాల్లో రసవత్తరమైన ఘట్టం కోడిపోరు



ప్రజాశక్తి - కారంపూడి

పౌరుషానికి ప్రతీక పల్నాటి వీరారాధన ఉత్సవాలు అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన శనివారం కారంపూడిలోని వీరుల దేవాలయం ప్రాంగణంలో పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవతో కలిసి కోడి పందేలు నిర్వహించారు. మాచర్ల రాజ్యం తరపున బ్రహ్మనాయుడు చిట్టీమల్లు కోడిని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చేతబునారు. గురజాల రాజ్యం తరపున నాయకురాలు నాగమ్మ పందెపు కోడి శివంగిడేగను ప్రముఖ వైద్యులు ఉన్నం నాగమల్లికార్జునరావు చేత పట్టుకున్నారు. పందెంలో బ్రహ్మనాయుడు కోడి రెండు సార్లు విజయం సాధిస్తుంది. మూడవ సారి ఎవరు గెలిస్తే వారు రాజ్యం వదిలి వెళ్లాలని అలనాడు బ్రహ్మనాయుడును నాయకురాలు నాగమ్మ రెచ్చగోట్టగా బ్రహ్మనాయుడు సిద్ధం అవుతాడు. ఈ మేరకు నాయకురాలు నాగమ్మ కుట్రలు, కుతంత్రాలతో నాగమ్మ కోడి అయిన శివంగిడేగ విహాయాన్ని సాధిస్తుంది. దీనితో బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలి అరణ్యవాసానికి వెళ్లినట్లు చరిత్ర చెపుతుంది.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వీరులను స్మరించుకుంటూ ఉత్సవాలు రోమ్ దేశంలో జరుగుతాయని ఆ తరువాత కారంపూడిలోనే జరుగుతాయని అన్నారు. ఇంత విశిష్టత కలిగిన ఉత్సవాలు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరగడం తన

అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకొని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింపజేసేలా అందరూ కృషి చేయాలన్నారు. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన సినీ నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ సుమారు 900 ఏళ్లుగా ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని అన్నారు. అనంతరం అలనాడు వీరులు వాడిన ఆయుధాలను ఎంపీ, ఎమ్మెల్యే చేతబునారు. కార్యక్రమంలో గౌతమ్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కె.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపిడిఒ జి.శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్, సర్పంచ్ సరస్వతిభాయి పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ఏమాత్రమూ పట్టని ఆరోగ్య మిత్రలు

ప్రజాశక్తి - వినుకొండ

ఆరోగ్య శాఖలో అటు ప్రభుత్వానికి, ఇటు రోగులకు మధ్య ఆరోగ్య మిత్రలు కీలక భూమిక పోషిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలీచాలని వేతనాలతో వారి జీవనం ఇబ్బందులతో సాగుతోంది. ఉద్యోగ భద్రత లేకపోవడం వారిని భవిష్యత్‌పై మరింత ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు ట్రస్టులో కాకుండా బీమా కంపెనీల్లో కలిపితే తమ సీనియారిటీ పోతుందని, అదే జరిగితే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతామని చెబుతున్నారు.

ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభమైన తొలినాళ్లలో 2007 ఏప్రిల్ 1న, 2008 ఆగస్ట్ 15 రెండు విడతలుగా ఆరోగ్య మిత్రలను అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన నియమించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ఆరోగ్యశ్రీ ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో దాదాపు 2 వేల మంది ఆరోగ్య మిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి నెలకు రూ.15 వేల వేతనం ఇస్తున్నారు. పిఎఫ్, ఇఎస్‌ఐ మినహాయించగా రూ.13,087 వస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మొత్తం కుటుంబ జీవనానికి ఏ మాత్రమూ చాలడం లేదు. పైగా ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో వీరికి సంక్షేమ పథకాలనూ వర్తింపజేయడం లేదు.

గుండె, కిడ్నీ, క్యాన్సర్, లివర్ సంబంధిత రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చింది. రోగులు ఆస్పత్రిలో చేరగానే వారికి రిజిస్ట్రేషన్ చేసి కౌన్సిలింగ్ ఇచ్చి భోజనాలు, ప్రయాణ ఖర్చులు, వైద్యం చేయించడం తదితర బాధ్యతలన్నీ ఆరోగ్య మిత్రలే చూస్తారు. గుండె ఆపరేషన్లు, పక్షవాతం బారిన పడిన వారికి ఏడాదికి నాలుగు సార్లు మందులు, పరీక్షలు చేయించాలి. వీటితో పాటు ఆయుస్మాన్ భారత్, ఇహెచ్‌ఎస్ ఉన్న వారికి, జర్నలిస్టులకు హెల్త్ స్కీములో భాగంగా ఆస్పత్రుల్లో రూములు ఇప్పించడంతో పాటు ఇరత వసతులు కల్పించి వైద్య పరీక్షలు చేయించే పనులనూ ఆరోగ్య మిత్రలే చేస్తున్నారు.

ఆరోగ్య మిత్రలను ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ నుంచి బీమా కంపెనీలో కలపనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆరోగ్య మిత్రలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా కాకుండా బీమా కంపెనీలలో ఆరోగ్య మిత్రలను కలిపితే సీనియారిటీ పోవడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగంలో వెయిటేజీ రాదని అంటున్నారు. ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నారు. దీనిపై సిఎం చంద్రబాబుతోపాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులను, ఇతర అధికారులను కలిసి విన్నవించారు. గతేడాది అక్టోబర్‌లో ఆరోగ్య మిత్రలతో సందర్భంగా కేడర్-2 ఇచ్చి జీతం రూ.3500 పెంచుతూ ఫైల్‌ను ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పంపిస్తామని చెప్పినా హామీ ఇంకా నెరవేరలేదని చెబుతున్నారు. రూ.25 వేలలోపు జీతం తీసుకునే ఉద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామనే హామీ కూడా అమలు కావడం లేదని వాపోతున్నారు.

హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి

జీవో 7 ప్రకారం ఆరోగ్య మిత్రలను కేటగిరీ-1లో చేర్చి తమను ఆప్‌కాస్‌లోకి తీసుకోవాలి. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేస్తేనే ఉద్యోగ భద్రత ఉంటుంది. సంక్షేమ పథకాలకు నోచుకోకుండా చేస్తున్న సిఎఫ్‌ఎంఎస్ ఐడీని తీసివేసి రేషన్ కార్డు, తల్లికి వందనం, విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇళ్ల స్థలాలు, పింఛన్ వంటి పథకాలు వర్తింపజేయాలి. నెలకు రూ.25 వేలు వేతనం ఇవ్వడంతోపాటు తమను బీమా కంపెనీలోకి కాకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్య సేవలోనే కొనసాగిచాలి.

మాచర్ల బుజ్జి, రాష్ట్ర అధ్యక్షులు, ఆరోగ్య మిత్ర అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్.

లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ ప్రతుల దహనం

మంగళగిరిలో

పెదకాకానిలో

ప్రజాశక్తి - తుళ్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. తుళ్లూరులో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపి, లేబర్ కోడ్స్ కాపీలను సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎం రవి,ఎం భాగ్యరాజు, తదితరులు దగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శుక్రవారం నాడు నోటిఫై చేసిన లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరి తాళ్లుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ వల్ల కార్పొరేట్ల కు, కంపెనీల యజమానులకు కార్మికులు కట్టు బానిసలుగా మారతారని అన్నారు. కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని కార్మిక వర్గం అంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈ లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే కార్మిక వర్గం నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని భాగ్యరాజు, రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పేరం బాబురావు, ఎన్ లక్ష్మణ్, జె నరేష్, షేక్ జానీ,నాగూర్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల మెడకు ఉరితాడుగా మారే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ తుళూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు.

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌ను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళగిరి లో సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నోటిఫై కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడటానికి మాత్రమే బిజెపి పని చేస్తుందని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై, లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణ సిఐటియు కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నోటిఫై కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని పది చోట్ల మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేసి నోటిఫై కాపీలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, సిఐటియు పట్టణ అధ్యక్షులు వై కమలాకర్, వివిధ సంఘాల నాయకులు జి శ్రీనివాసరావు, కే బుజ్జి బాబు, ఎం రాంబాబు, మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షురాలు కే వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి వై శివ నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు పి తిరుపతమ్మ, కే సునీత, కే ఆంజనేయులు, డి శివరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెదకాకాని శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న 8 గంటల పని దినాలు రాత్రులు మహిళలు పరిశ్రమలలో పనిచేయకూడదు అనే చట్టాలను సవరించి కార్మికులు 12 గంటలు పనిచేయాలని మహిళలు పురుషులతోపాటు రాత్రులు పరిశ్రమలలో పని చేయించాలని కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే లాగా కార్మికులకు పని భారం పెరగడంతో పాటు యజమానులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను మార్పుచేసి నాలుగు లేబరకోడ్‌లుగా కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని తక్షణమే ఈ నోటిఫై రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.జైపాల్, వి.ఆవాజ్, కె.ఆనంద్, పి.ఆదిలక్ష్మి, ఎన్.కుమారి, పి.మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

కార్మికుల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం,తీసుకొచ్చిన జీవో కాపీలను రద్దు చేయాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ మస్తాన్ వలి, శ్రావణ్ కుమార్, సతీష్, యాకోబు, గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో

ప్రజాశక్తి విలేకరి వెంకట్రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

నివాళులర్పిస్తున్న జి శివరామకృష్ణ

ప్రజాశక్తి మేడికొండూరు మండలం విలేకరి డి వెంకట్రావు (46) గుండె పోటుతో మృతి చెందారు. శనివారం ఆయన స్వగ్రామం డోకిపర్రులో అంత్య క్రియలు నిర్వహించారు. వెంకట్రావు భౌతిక కాయానికి ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి శివరామకృష్ణ, గుంటూరు, పల్నాడు జిల్లా సిబ్బంది బి సుధాకిరణ్, ఎవిడి శర్మ, సిహెచ్ శంకర్, ఎన్ కృష్ణ, సాగర్ విలేకర్లు తదితరులు ఘన నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతు దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజాశక్తిలో విలేకరిగా బాధ్యతలతోపాటు, ఫోటో గ్రాఫర్‌గా కూడా రాణించిన వెంకట్రావు మృతి తీరని లోటు అన్నారు. కుమార్తె వివాహా వేడుకలు నిర్వహించుకున్న కుటుంబానికి వెంకట్రావు మృతి కోలుకోలేని విషాదమని, తాము అందరం ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వెంకట్రావుకు భార్య ఇద్దరు కుమార్తెలు , కుమారుడు ఉన్నారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-గుంటూరు

పన్నువసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మొండి బకాయిదారుల ఇళ్ల లేదా కమర్షియల్ సంస్థల ట్యాప్ కనెక్షన్‌లు తొలగించాలని అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత వార్డ్ సచివాలయాల వారీగా ఉన్న అసెస్మెంట్లు, బకాయిలు, రోజువారీ వసూళ్లు చేయాల్సిన లక్ష్యంపై సమీక్షించి, పన్ను వసూళ్లలో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ మాట్లాడుతూ రోజువారీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా చేయాల్సిన పన్ను వసూళ్లలో జీరో శాతంతో ఉన్న అడ్మిన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. సదరు కార్యదర్శులు వచ్చే వారం జరిగే సమీక్షా సమావేశం నాటికి పన్ను వసూళ్లలో పురోగతి చూపించకుంటే విధుల నుండి సస్పెండ్ వంటి కఠిన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే రెండో అర్ధ సంవత్సరం వచ్చినప్పటికీ ఆస్తి, ఖాళీ స్థల, త్రాగునీటి, మీటర్ల చార్జీలు వసూళ్లలో అలసత్వం వీడకుంటే ఎలా అని అసహనం వ్యక్తం చేశారు. బకయిదారులకు పన్ను చెల్లింపుపై నోటీసులు ఇవ్వడం, స్పందించకుంటే ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ లు డిస్ కనెక్షన్ చేయడం, రెడ్ నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు రవికిరణ్ రెడ్డి, మదన్ గోపాల్, రెహ్మాన్, సాదిక్ భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేగంగా రాజధాని రహదారుల అభివృద్ధి

సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి- తాడేపల్లి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శనివారం ఉండవల్లి,సీతానగరం ప్రాంతంలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పలు కీలక నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా రాజధానికి సీడ్ యాక్సిస్ రోడ్డు పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు, గుంటూరు ఛానల్, బకింగ్‌హామ్ కెనాల్స్‌పై నిర్మిస్తున్న వంతెనలను తనిఖీ చేశారు. కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం వద్ద చేపట్టిన స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాజధానిలో రహదారులను వేగంగా అభివృద్ధి చేసి కనెక్టివిటీని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు తమ

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, ఆ దిశగా పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా తాడేపల్లి కెఎల్ రావు కాలనీలో ఇల్లు కోల్పోయే పేదలకు ఇప్పటికే స్థలాలు కేటాయించడంతోపాటు, నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగిందని చెప్పారు.

నేడు సిఐటియు జిల్లా 11వ మహాసభకు ముస్తాబైన తాడేపల్లి

ప్రజాశక్తి- తాడేపల్లి

కార్మిక వర్గ దిక్సూచి.. పోరాటాల ఛాంపియన్.. సిఐటియు గుంటూరు జిల్లా 11వ మహాసభలు ఆది, సోమ వారంలో తాడేపల్లి పట్టణంలో జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొననున్నారు. మేక అమరా రెడ్డి భవన్లో ప్రతినిధుల సభ, బోసు బొమ్మ సెంటర్ నుండి, నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన, అనంతరం జరిగే బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర నాయకులు దయ రమాదేవి, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి లక్ష్మణరావు, దండ లక్ష్మీనారాయణ స్థానిక నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారు. మహాసభలు జయప్రదం కోసం గత 10 రోజుల నుండి సిఐటియు కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారు. మహాసభలు జరిగే అమరారెడ్డి భవన్ రోడ్డు చివరన స్వాగతం ద్వారం ఏర్పాటు చేశారు. మంగళగిరి వైపు నుండి వైపు తాడేపల్లిలోకి ప్రవేశించే సాయిబాబా గుడి వద్ద నుండి ముగ్గురోడ్డు ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ వరకు జెండాలు తోరణాలతో అలంకరించారు. బహిరంగ సభ జరిగే నెహ్రూ బొమ్మ సెంటర్లో జెండాలు, తోరణాలతో ఉత్సాహ పూరిత వాతావరణం తీసుకొచ్చారు. మెయిన్ రోడ్ కిలోమీటర్ దూరం విద్యుత్ స్తంభాలకు సిఐటియు జెండాలతో అలంకరించారు. సిఐటియు జిల్లా మహాసభ లు సందర్భంగా తాడేపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. నిరంతరం కార్మిక వర్గ సమస్యలపై సిఐటియు అనేక పోరాటాలు సాగిస్తోంది. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్య ల పరిష్కారం కోసం కార్యకరణ ప్రణాళిక ఈ మహాసభల్లో రూపొందిస్తామని నాయకులు తెలిపారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోరాటాల్లో సిఐటియు అగ్రభాగాన నిలిచిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని గత రెండు సంవత్సరాలుగా సిఐటియు కార్మికుల తరఫున నిలబడి పనిచేస్తుందని వెల్లడించారు. ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె పోరాటం ద్వారా వేతనాలు పెంచుకున్నారు. పారిశుధ్య కార్మికులను అప్కాసులోనే కొనసాగించాలని పోరాడి ఫలితం అందుకున్నారు. 42 రోజులపాటు సాగిన అంగన్వాడి సమ్మె పోరాటం ద్వారా గ్రాడ్యుటీ రిటైర్మెంట్

బెనిఫిట్స్, సమ్మె కాలానికి జీతాన్ని కూడా కార్మిక సంఘం అండతో సాధించుకున్నారు. భవన నిర్మాణ కార్మికులు, ఆటో, ముఠా కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని పోరాటాలు నిర్వహించింది. ఎం డి ఎం పాఠశాల శానిటేషన్ కార్మికుల వేతనాల కోసం పోరాటం సలిపింది. వీఆర్‌ఏ, వివో ఏ ల పోరాటాలకు, ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇచ్చి నిలబడింది. ఏ సి సి భూముల స్వాధీన ఉద్యమంలో సిఐటియు రాష్ట్ర, జిల్లా,

స్థానిక నాయకులు ప్రత్యక్షంగా పాల్గొని వారి కండగా నిలబడింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జాతీయ స్థాయిలో కార్మిక వర్గాన్ని కూడగట్టి,8 గంటల పనిని కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక చట్టాల సవరణలను ఉపసంహరించు కోవాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు సాధించిన ఘనత సి ఐ డి కె దక్కుతుంది. కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు జిల్లా మహాసభలు పోరాటాల గడ్డ తాడేపల్లిపై ఆదివారం ఉదయం 11 గంటల నుండి ప్రారంభం కానున్నాయి.

భూ రీసర్వే చేస్తున్న అధికారులు

గుండ్లపాడులో భూమి రీసర్వే

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండల పరిధిలోని గుండ్లపాడు గ్రామంలో భూమి రీసర్వే వరకు ఇన్‌స్పెక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహాశీల్దార్ రాజశేఖర్ నాయక్ గురజాల, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు హాజరై గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వేను పరిశీలించారు. తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రెవెన్యూ సిబ్బందితో అన్ని కోణాలలో భూ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తారని చెప్పారు. రైతులు చూపించిన హద్దుల ప్రకారం భూ రీసర్వే చేస్తారని చెప్పారు. సర్వేయర్లు నరేష్ నాయక్ అమరలింగారెడ్డి అశోక్ నాయక్ గ్రామ విఆర్ఓ ప్రశాంతి రాజు గ్రామ రెవెన్యూ అధికారి రైతులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి పాపకుమారి

ఎరువుల దుకాణాలను తనిఖీ

ప్రజాశక్తి - దుర్గి

మాచర్ల మండల వ్యవసాయాధికారి డి. పాపకుమారి మాచర్ల పట్టణంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిష్టర్, బిల్లు పుస్తకాలు, ఇన్వాయిస్ కాపీలను పరిశీలించి భౌతిక నిల్వలను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎంఆర్పీ ధరలకే ఎరువుల అమ్మకాలు జరపాలని తెలిపారు. మండలంలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాలలో మాచర్ల జిడిసిఎంఎస్ కేంద్రాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. తనిఖీలలో వ్యవసాయ విస్తరణాధికారి యం.మార్కండే యులు పాల్గొన్నారు.

రైతుల వివరాలు యాప్‌లో నమోదు చేయండి

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రకతి వ్యవసాయం చేస్తున్న రైతులను, వారి పంట వివరాలను యాప్‌లో నమోదు చేయాలని పల్నాడు జిల్లా ఎన్ఎఫ్ఏ అప్పలరాజు అన్నారు. ప్రస్తుత కాల పరిస్థితుల ప్రకారం రైతులందరూ రసాయనాలు వీడి ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండి, పెట్టుబడి తగ్గి రైతుకు ఆదాయం వస్తుందని ట్రైనింగ్ ఎన్ఎఫ్ఏ సైదయ్య అన్నారు. సోమవారం క్రోసూరు వెలుగుకార్యాలయంలో క్రోసూరు, అచ్చంపేట, రాజుపాలెం బెల్లంకొండ, అమరావతి మండలాల్లో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా సిబ్బంది మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో ప్రతి రైతును వారి పొలంలో రాజీలేని సూత్రాలను పాటించే విధంగా సిబ్బంది పని చేయాలని, ఏ గ్రేడ్, ఏటీఎం మోడల్‌ను సాగు చేయాలని అన్నా రు. ఆర్డీఎస్, ఎస్‌టిఎస్ కిట్లను తయారు చేయాలని తెలిపారు.

సేంద్రియ ఉత్పత్తులకు డిమాండ్

ప్రకతి వ్యవసాయంలో పండించిన ఆహార ఉత్పత్తులకు డిమాండ్ ఉందనీ, సేంద్రియ ఆహార ఉత్పత్తులు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు జయలక్ష్మి, అనంతలక్ష్మి, అంజలి, క్రోసూరు డివిజన్ ప్రకతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం.. రోడ్లు అధ్వానం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రోడ్లు గుంతల మయమై అధ్వానంగా మారాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని వినుకొండ- కారంపూడి రాష్ట్ర హైవేపై భారీగా ఏర్పడి వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారిన గుంతల మరమ్మత్తుల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసి అభి వృద్ధిని గాలికి వదిలే సారని ఆరోపించారు. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో వాహన రాకపోకలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, ఆర్అండ్ బి,పంచాయతీరాజ్‌మున్సిపాలిటీఅధికారులు పాల్గొన్నారు.

ఎన్ఎస్పి కాలువపై వంతెన ప్రారంభించిన చీఫ్ విప్ జీవి..

పట్టణంలోని ఎన్ఎస్పి పెరుమళ్ళపల్లి మేజర్ కెనాల్‌పై నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

రోడ్డు మరమ్మతులు పనులు ప్రారంభిస్తున్న ఆంజనేయులు

ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లకు పైగా నిర్మించిన కాలువపై వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదాన్ని పొంచి ఉందని, చిన్న బ్రిడ్జి కావటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, కొత్తపేట, సిద్ధార్థ నగర్ వాసులతో పాటు పట్టణ ప్రజలు తన దృష్టికి తెచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20లక్షల నిధులు కేటాయించి కాలువపై పెద్ద వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్ళ నిండిన సందర్భంగా సిడిపిఓ కాంత కుమారి ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ కాంత కుమారి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి అధికార యంత్రాంగంతో పారదర్శకత, జవాబు దారీ తనం ప్రతి ఉద్యోగి తన పరిధిలో ఉన్న సమాచారాన్ని అభ్యర్థించిన వారికి అందజేయాలని, బాధ్యతగా ఉండాలని తెలిపారు. చట్టంలో ఉన్న ప్రాథమిక సమాచారం, సెక్షన్ల గురించి వివరించారు. అనంతరం జొన్నలగడ్డ, ములకలూరు సెక్టార్ కార్యకర్తలచే ర్యాలీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర సాయి సిబ్బందిగా పనిచేస్తున్న పి జోష్ణ మేరి గోల్డ్, ఎం వాణి, జి పార్వతి, ఎం జోజమ్మ, మరియకుమారి, ఎస్.కె గౌస్య, ఎస్.కె షమ్మీ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి - దుర్గి

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల స్వామి వివేకానంద సేవాశ్రమంలో శనివారం ఆధార్ కార్డు లేని చిన్నారులకు ఆధార్ కార్డ్స్ తీయించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. సేవాశ్రమం దగ్గర నివసిస్తున్న చెంచు చిన్నారులకు ఆధార్ కార్డు లేనందున స్కూల్‌కి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్న విషయం తెలుసుకున్న గోవిందరెడ్డి స్థానిక తహాశీల్దార్ కిరణ్‌కుమార్, కమిషనర్ వేణుబాబు సహకారంతో వారందరి బయోడేటా సేకరించి, వారందరికీ డేట్ అఫ్ బర్త్ చేసి, సేవాశ్రమంలోనే ఆధార్ కార్డు తీయించినట్లు గోవిందరెడ్డి తెలిపారు.

రోటరీ సేవలు అమూల్యమైనవి

ప్రజాశక్తి - దుర్గి

నియోజకవర్గంలో రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు అమూల్య మైనవని స్థానిక కెసిపి సిమెంట్స్ యూనిట్ హెడ్ వి. వెంకటరమణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో రోటరీ యువజన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మాచర్ల నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 350 మందికి పైగా విద్యార్థులకు మొమెంటోలు, సర్టిఫికెట్లు, మెడల్స్, అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటరమణ, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జిల్లా 3150 అవార్డు కమిటీ చైర్మన్ పంగులూరి విష్ణు బాబు మాట్లాడుతూ శారీరక రుగ్మతలను కాపాడుకోవడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ళ వేణుబాబు మాట్లాడుతూ క్రీడలు జీవితానికి కావలసిన ఆత్మ నిబ్బరతను కలిగిస్తుందన్నారు. అధ్యక్ష కార్యదర్శులు టి. సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, ట్రెజరర్ వై.వెంకట్రామయ్య, కె.నాగేశ్వరావు, న్యూజనరేషన్ డైరెక్టర్ ఏ.నాగార్జున రెడ్డి, టి.శ్రీని వాసరావు, ఈ.వో సాంబయ్య రోటరీ సభ్యులు, రోటరీ ఆన్స్ వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి సందర్శించిన అధికారులు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేప్రోసి విభాగం, స్టేట్ టీం నుండి డాక్టర్ జె.ఉషారాణి, సీనియర్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.జయరామ కృష్ణ, జూనియర్ మెడికల్ ఆఫీసర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 17 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న ఎలొసిడిసి కార్యక్రమం (లేప్రోసి వ్యాధి అనుమానితుల సర్వే) అమలును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి.భరద్వాజ, డాక్టర్ ఎం.ప్రభాకరరావుని అడిగి తెలుసుకునారు. పిహెచ్‌సిలోఅందుబాటులో ఉన్న యాక్షన్ ప్లాన్ ప్రకారం కారుచోల, యడ్లపాడు-1 ఆరోగ్య ఉప కేంద్రాలలోఇంటింటికి జరుగుతున్న సర్వే పురోగతిని పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు అందించారు. గ్రామ ప్రజలకు సర్వే గురించిన అవశ్యకత గురించి వివరించారు. ప్రతి రోజూ సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పరీక్షలుచేసి వ్యాధి నిర్ధారించాలని, ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించియున్నారు. వీరితో పాటు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, లేప్రోసి విభాగము నుండి బి.ప్రభాకరరెడ్డి, డిపిఎంఎ జెవి.రమణా రావు, డిపిఎంఒ డాక్టర్ పి.భరద్వాజ, వైద్యాధికారి, ఇతర ఉన్నత అధికారులు, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామశేషగిరిరావు

క్రీడలతో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ఈపూరు

క్రీడలలో రాణించటం ద్వారా ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చుని శ్రీ ధనలక్ష్మి వ్యాయామ, జూనియర్ కళాశాలల సెక్రటరీ, కరెస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు అన్నారు. మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్ళ శ్రీ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రామ శేషగిరిరావు మాట్లా డుతూ శ్రీ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు ఈనెల 28,29వ తేదీలలో అంతర కళాశాలల మహిళల బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో 20 జట్లు పాల్గొంటాయని ఎంపికైన జట్టు బెంగళూరులోని క్రిచ్ యూనివర్సిటీలో డిసెంబర్ 29 నుండి జనవరి 2 వరకు జరిగే సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే నవంబర్ 29న అంతర కళాశాలల మహిళల నెట్‌బాల్ పోటీలను నిర్వహించి ఆల్ ఇండియా జట్టును ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన జట్టు మచిలీపట్నం కష్ణ యూనివర్సిటీలో ఫిబ్రవరి 26న జరిగే ఆల్ ఇండియా నెట్ బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య, ప్రిన్సిపాల్ డా.చుండు వెంకట్రావు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - మాచర్ల

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల మండల న్యాయ సేవ కమిటి డిసెంబర్ 13న స్థానిక కోర్టు హాల్ నందు జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మండల న్యాయసేవ కమిటి చైర్మన్, ప్రధాన సివిల్ జడ్జి శ్రీనివాస్ కల్యాణ్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్, భరణం, గృహహింస కేసులు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, విద్యుత్ కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, ముందుస్తు రాజీచేసుకోవాల్సిన కేసులు, ఇరు పక్షాల మధ్య సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కంచబడునని తెలిపారు. మాచర్ల న్యాస్థానాల పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆటల్లో సత్తాచాటిన విద్యార్థులు

ప్రజాశక్తి - దుర్గి

విద్యతో పాటు ఆటల పోటీలలో దుర్గి ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటటం గర్వకారణంగా ఉందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ యం.రెహమాన్ అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో అధ్య క్షులు తుమ్మల సత్య ప్రసాద్, సెక్రటరీ ఆలేటి కోటేశ్వర రావు సారథ్యంలో జరిగిన మూడు మండలాల పరిధిలో నిర్వహించిన ఆటల పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 25 విభాగాలలో ఆదర్శపాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రధమ స్థానంలో నిలిచి తమ ప్రతిభను చాటుకు న్నారు. ఆదర్శ పాఠశాలలోవిజేతలైన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధరల జాబితా ఏర్పాటు చేయించండి

ప్రజాశక్తి - క్రోసూరు

జిల్లాలో ప్రతి చిల్లర కోట్ల వద్ద ధరల జాబితా ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బల్ చైర్మన్ ప్రజాసేవ రత్న గార్లపాటి దాసు అన్నారు. శనివారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని కలెక్టర్ కత్తిక శుక్ల ఐఏఎస్ కు అర్జీ ద్వారా తెలిపినారు. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన కూడా జిల్లాలోని నిత్యవసర సరుకులు అమ్ముచున్న కిరాణా షాప్ వారు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు నిత్యవసర సరుకులు అమ్ముతున్నారనీ కలెక్టర్ కు తెలిపినారు. నిత్యావసరాల సరుకులపై జీఎస్టీ తగ్గినా క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. ఎవరన్నా ఒకరు ఇద్దరు అక్రమ దారులపై కేసులు కడితే అది కూడా నామమాత్రపు జరిమానా విధిస్తున్నారని చెపారు. దీనిపై కలెక్టర్ స్పందించి జిల్లా పంచాయతీ అధికారిని పిలిచి జీఎస్టీ అధికారులతో మాట్లాడి వెంటనే చిల్లర కోట్ల వద్ద నిత్యావసర సరుకులు ధరలు జాబితాను ఏర్పాటు చేయించాలని ఆదేశించారని హర్షం వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

రూ. 10వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - దుర్గి

మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ 4వార్డులో నివసిస్తున్న బొమ్మపల్ల లక్ష్మి భర్త రంగయ్య (48) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మట్టి ఖర్చులు నిమిత్తం వారి కుమారుడు బాజీకి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంటి, పులుసు రఘునాథరెడ్డి, నాగిరెడ్డి, గట్ల కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఎపిపిటిడి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

ప్రజాశక్తి - దుర్గి : ఎపిపిటిడి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా రీజనల్ కమిటి ఎన్నిక జరిగింది.అధ్యక్షులుగా మాచర్ల ఆర్టీసీ డిపోకు చెందిన జె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బి.మహేశ్వరరావు, బి.కాంతారావు, సెక్రటరీగా ఎం.జె.వి ప్రభావతి, జాయింట్ సెక్రటరీగా బి.కిరణ్, జి.రాజారాం, కె.అరుణజ్యోతి ఎన్నికయ్యారు. వీరిని రాష్ట్ర అధ్యక్షులు పి.రాజ్యలక్ష్మి, జనరల్ సెక్రటరీ ఎవి.రాజు, బి.మహేష్ అభినందించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు
ఆదివారం 23 నవంబర్ 2025

నిరసన ప్రదర్శన చేస్తున్న సిఐటియు నాయకులు

పోరాటాల ద్వారానే హక్కులను సాధిస్తాం

ప్రజాశక్తి - కొల్లిపర

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తోన్న నాలుగులేబర్ కోడ్లను నిరసిస్తూ శనివారం కొల్లి పర పంచాయతీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్ర హం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిఐటి యు నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించేందుకు శుక్రవారం నోటిఫై చే సింది. కార్పొరేట్ల పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం చేశారని తెలిపారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై లేబర్ కోడ్లపై భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. సిఐటియు మండల కన్వీనర్ ఎం. జయప్రద కోకన్వీనర్ ఎం.రమేష్, పీఎస్ పాదం ఎం. కుమారి పిఎస్ పాదం కే.సీతమ్మ కే.రమణ కే.దేవ రాజు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న టిడిపి నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఐటీ విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సహకారంతో ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వ రం గ్రామానికి చెందిన పినపాటి సుబ్బారావుకు శనివారం గ్రామ టిడిపి నాయ కులు రూ.లక్ష 17వేల 52లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టిడిపి నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ నాగూర్ వలి, గుంపెన నాగేశ్వరరావు, షేక్ ఇమాంస, బెజ్జం బాబు రావు, షేక్‌మస్తాన్ బి.చిలకా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోబోతో విద్యార్థులు, అధ్యాపకులు

ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాలలో రోబో ఎక్స్పో

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాలలో శనివారం రోబో ఎక్స్పో 2025 నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం లాజర్ బాబు మాట్లాడుతూ స్పెహారోనిక్స్ టెక్నాలజీ బృం దం కళాశాలలో రోబో ఎక్స్పో 2025 నిర్వహించిందనీ, రోబో ద్వారా భవిష్యత్తులో ఉపయోగాలు, అది పనిచేసే సాంకేతిక పరిజ్ఞానంపై వారు వివరించినట్లు తెలిపారు. రోబోతో విద్యార్థులకు ఇంటరాక్షన్ నిర్వహించారు. కార్య క్రమంలో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్స్ ఎస్ శివన్నారాయణ, కె కష్టారెడ్డి, శశిధర్, అరుణ్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, పాల్గొన్నారు.

రేపు సఖి సురక్ష హెల్త్ క్యాంప్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పట్టణ పేద రిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరిలోని శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు కళావేదికలో ఈనెల 24వ తేదీన ఉదయం 9 గంటల నుండి "సఖీ సురక్ష" హెల్త్ క్యాంపు జరుగుతుందని మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.ఆలీంబాష శనివారం తెలి పారు. అన్ని వర్గాల మహిళలకు అన్ని రకాల మెడికల్ టెస్ట్‌లు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. అవకాశాన్ని కార్పొరేషన్ పరిధిలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పంట కొనుగోలు ప్రభుత్వ బాధ్యత

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతులు కౌలు రైతులు అని భేదం లేకుండా పండించిన పంటను ప్రభుత్వం బాధ్యతగా కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్న శివశంకర్ కోరారు. స్థానిక షాది ఖానాలో శనివారం జరిగిన మండల స్థాయి రైతు సం ఘం మూడో మహాసభలో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినంత మాత్రాన ఉపయోగం లేద న్నారు. ఇప్పటికే రైతాంగం అకాల వర్షాలకు ఖరీఫ్ ప్రారం భంలో రెండుసార్లు నష్టపోయారనీ, నిబంధనలు సడలించి పంట మొత్తం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతాం గాన్ని ఆదుకోవాలని అన్నారు. డిసెంబర్ 6, 7 తేదీలలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు నడికుదురు యోగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాలకు రైతాంగం నష్టపోతే మూడు వంతులు నష్టం సంభవిస్తేనే నష్టపరిహారం చెల్లిస్తా మని ప్రభుత్వం ప్రకటించడం సరికాదని విమర్శించారు.

మాట్లాడుతున్న జొన్న శివశంకర్

దుగ్గిరాల తూర్పువైపు ప్రాంతంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. 15మంది సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేశారని చెప్పారు. మండల అధ్యక్షుడుగా నడి కుదురు యోగే శ్వరరావు ఉపాధ్యక్షుడిగా ఎం.సుబ్బారావు కార్యదర్శిగా యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు సహకార దర్శులుగా సిద్దబత్తిని ఆంజనేయులు, అద్దంకి పాములును ఎన్ను కున్నారు. భవిష్యత్తులో రైతాంగం చేయవలసిన కర్తవ్యం గురించి కమిటీ చర్చించాలని కోరారు. కార్యక్రమంలో ములక శివ సాంబిరెడ్డి మన్నవనాగమల్లేశ్వరరావు ఎస్. ఆంజనేయులు ఎన్ సుబ్బారావు ఏడుకొండలు జి.శ్రీనివాస రావు ఎం.మరియాదాసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

90/77 అసైన్‌మెంట్ చట్ట సవరణ రద్దు చేయండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

కూటమి ప్రభుత్వం 90/77 అసైన్‌మెంట్ చట్ట సవ రణను రద్దు చేయాలనీ, పేదలు సాగు చేసుకుంటున్న లంక భూములకు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 27వ తేదీన మంగళగిరిలోని రాష్ట్ర భూ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్లు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు తెలిపారు. శనివారం దుగ్గిరాలలోని షాదీ ఖానా లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయ న ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అప్పారావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 58లక్షల ఎక రాలు పేదలకు అసైన్డ్ చేసినట్టుగానూ, విభజిత ఆంధ్ర ప్రదేశ్లో 38లక్షల ఎకరాలను 26లక్షల కుటుంబాలకు అసైన్డ్ చేసినట్లుగా ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఇప్ప టికే రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పేదలకు భూములను పదో పరకో ఇచ్చి అన్యాక్రాంతం చేసి అనుభవిస్తున్నారన్నారు. లంకభూముల్లో సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు లేవనీ, ప్రకృతి వైపరీత్యాలు, వరదల వల్ల పంటకు నష్టం జరిగితే ప్రభుత్వం ఇచ్చే ఎటువంటి సహాయం వారికి అంద డం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని ఆయన డిమాం డ్ చేశారు. వివిధ ప్రాంతాల్లో వివిధ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇండ్లపట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఏపీ వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, నాయకులు వై. కోటే శ్వరరావు, ఎస్.సుబ్బారావు, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - తెనాలి

రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి కె.సుధీర్ బాబు చెప్పారు. రూరల్ గ్రామాలు బుర్రిపాలెం, పెదరా వురు తెల్లప్రోలు, సోమసుందరపాలెం గ్రామాల్లో శనివారం పర్యటించిన ఆయన రైతులకు ధాన్యం నూర్పిడిపై తీసు కోవా ల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు తెలి పారు. రైతులు దళారులను నమ్మ వద్దని, కొనుగోలు కేంద్రా ల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు వాట్సాప్ ద్వారా కూడా షెడ్యూల్ చేసుకోవచ్చు నన్నారు. రైతులు తమ ఫోన్‌నెంబర్ నుంచి 73373 59375కు హాయ్ అని పంపి షెడ్యూల్ చేయాలని తెలపా లన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అను సంధానిత బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేస్తారని చెప్పారు. ధాన్యం విక్రయంలో ఏ దశలోనూ రైతు నష్టపో కుం డా పూర్తి పారదర్శకతతో మద్దతు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చేస్తుందని రైతులందరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

పక్కాగృహాల కోసం 30వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోండి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న పక్కాగృహల నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పిఎం.ఎ.వై.జి) కింద కేంద్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు పక్కా గహాలు మంజూరు చేస్తుందని సొంత స్థలం కలిగిన అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సంప్రదించి ఇంకా దరఖాస్తు చేయనివారు త్వరగా చేసుకోవాలన్నారు. ఏ.ఇ. జియో ట్యాగ్ ద్వారా లబ్ధిదారుని ఇంటి స్థలాన్ని పరిశీలిస్తారన్నారు. సొంత గృహం ఉన్నవారు గతంలో ప్రభుత్వం ద్వారా పక్కా గృహం మంజూరైన వారు అనర్హులు అన్నారు. నెలసరి ఆదాయం 12000 నుంచి రు.15000 రూపాయలు వరకు మించి ఉండరాదన్నారు. మండలంలో అర్హులైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఈ రోజు జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంట ఉన్నారు.

పురమిత్ర యాప్‌తో పౌర సేవలు మరింత చేరువ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లినగరపాలక సంస్థ కమిషనర్ అలీంబాషా శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సేవలను ప్రజలకు చేరువ చేసి, మరింత సులభతరం చేయడానికి పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని. పట్టణ ప్రాంత పౌర లు ఇంటి వద్ద నుంచే వివిధ సేవలను పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కమిషనర్ వివరించగా, సమస్యలను ఫోటో లేదా వాయిస్ రూపంలో పంపే అవకాశంతో పాటు రియల్ టైమ్ ఫిర్యాదు నమోదు, వెంటనే స్పందన వంటి ప్రత్యేకతలు యాప్‌లో ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదుల పురోగతిని కూడా ప్రజలు స్వయంగా ట్రాక్ చేసుకునే సౌకర్యం కల్పించబడినట్లు చెప్పా రు. యాప్ తెలుగు భాషలో కూడా అందుబాటులో ఉండ టం ప్రతి ఒక్కరికీ ఉపయోగకరమని పేర్కొన్నారు. Google Play Store Apple App Store,Puramithra అని సెర్చ్ చేసి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచిం చారు. పరిశుభ్రత, ప్రజారోగ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణా ళిక, పేదరిక నిర్మూలన, ఇంజనీరింగ్, వీధి దీపాలు, రెవెన్యూ వంటి కీలక విభాగాల్లో 20 నుండి 25 వరకు సేవలను అనుసంధానం చేసినట్టు వివరించారు. నీటి సరఫరాకు సం బంధించి పైపుల లీకేజీలు, తాగునీటి సమస్యలు, నీటి కాలు ష్యం, అక్రమ నీటి కనెక్షన్లపై కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే వీలుందని చెప్పారు. ప్రతి సేవ పరిష్కారానికి కనీ సం 24 గంటల నుండి గరిష్టంగా 30రోజులు గడువు నిర్ణ యించినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా, ఇంటి నుంచే సమస్యలను నమోదు చేసి త్వరితగతిన పరిష్కారం పొందవచ్చని కమిషనర్ అలీం బాషా తెలిపారు. అందరూ పురమిత్ర యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని, స్మార్ట్‌గా పౌరసేవలను వినియోగించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు.

శరవేగంగా జరుగుతున్న రోడ్డు పునర్నిర్మాణ పనులు

ఈమని రోడ్డుకు మహర్దశ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మంగళగిరి ఎమ్మెల్యే, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో దుగ్గిరాల పాతలాకుల వద్ద నుంచి ఈమని గ్రామంలోని పాత సమితి కార్యాలయం వరకు నాలుగు కిలో మీటర్ల రోడ్డుకు శనివారం మరమ్మత్తులు చేపట్టారు. రోడ్డు మర మ్మతులు పనులు చేపట్టాలని స్థానిక ప్రజల కోరిక మీదట మం త్రి వెంటనే స్పందించి రూ.2కోట్ల82 లక్షలు మంజూరు చేయ డంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయాల పూర్వ వైభవానికి కృషి

ప్రజాశక్తి - తెనాలి

ఆలయాల పూర్వ వైభవానికి కృషి చేయనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్థానిక వైకుంఠపురం ఆలయంలో నూతనంగా నిర్మించిన పొంగల్ షెడ్, కేశఖండనశాలను కుమార్‌పంప్స్ అధినేత కొత్త సుబ్ర మణ్యంతో కలిసి ప్రారంభించారు. మనోహర్ దంపతులు ఆల యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనం తరం పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో రూ. 92లక్షలతో నిర్మించిన అర్చకుల వసతి గదులు, ఆలయ అధికారులు, పాలకవర్గం కార్యాలయాలను ఆయన ప్రారం భించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ వైకుంఠపురం ఆల య అభివృద్ధికి, భక్తుల వసతి సౌకర్యాలు మెరుగు పరిచేం దుకు సహకరించిన కొత్త సుబ్రమణ్యంను అభినందించారు. ఆలయాల పూర్వ వైభవానికి కృషి చేస్తానన్నారు. ఆలయ పాలకవర్గం, భక్తు లు పాల్గొన్నారు.

ఘనంగా వివేక చిల్డ్రన్స్ ఫెస్టివల్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్ ఆడిటోరియంలో వివేక చిల్డ్రన్స్ కల్చరల్ ఫెస్టివల్ శనివారం నిర్వహించారు. వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఎస్పీ బి.జనార్దనరావు పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ కల్చరల్ ఫెస్ట్ విద్యార్థులలో నూతన ఉత్సా హాన్ని నింపుతుందన్నారు. సెల్ఫోన్ సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. డాక్టర్ వీరనారాయణరావు మాట్లాడుతూ నిత్యం చదువుతో కుస్తీ బట్టే విద్యార్థుల మానసిక ఉల్లాసానికి కల్చరల్ ఫెస్ట్ నిర్వ హించినట్లు చెప్పారు. వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జోనల్ సెక్రెటరీ గుత్తా వెంకటరత్నం, ప్రిన్సిపల్ శ్రావణి, డాక్టర్ రామరాజు మురళి లావణ్య రాధిక పాల్గొన్నారు.

బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిన్నాబత్తిని చిన్నయ్య ఎంపిక

ప్రజాశక్తి - ఫిరంగిపురం

బీసీ నవచైతన్య వేదిక రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులుగా గుంటూరు జిల్లా ఫిరంగిపురం పట్టణానికి చెందిన చిన్నా బత్తిని చిన్నయ్య ఎంపికైనట్లు బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శీలం వెంక టేశ్వర్లు ఉత్తర్వుల నియామక పత్రం శనివారం అంద జేశారు. ఈనెల 27వ తేదీన గుంటూరులో జరగబోయే బీసీ నవచైతన్య వేదిక సంఘం అభినందన సభలో చిన్నయ్యను అభినందించ నున్నట్టు అధ్యక్షులు తెలియజేశారు. సందర్భంగా నూతనంగా ఎంపికైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నయ్య మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవికి తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులకు కతజ్ఞతలు చెప్పారు. బీసీ నవచైతన్య వేదిక సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధిపరంగా విస్తరింపజేసి సంఘం అభివృద్ధికి నాయకులను, సభ్యులను కలుపుకొని నిత్యం పాటుపడతా నని చిన్నయ్య ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఆర్‌విఆర్ జెసి అసిస్టెంట్ ప్రొఫెసర్ హిమజకు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.హిమజకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాడేపల్లిగూడెం డాక్టరేట్ ప్రదానం చేసింది. హిమజ ' ఇన్వెస్టిగేషన్ ఆన్ డిజైన్ ఆఫ్ మైమో ఎంటెన్నాస్ అండ్ ఫిల్టెన్నాస్ ఫర్ వైర్‌లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్స్' అనే అంశంపై నేషనల్ ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.కిషోర్‌కుమార్, డాక్టర్ ఎస్.యువరాజ్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో పిహెచ్‌డి కలిగిన స్టాఫ్ మొత్తం 167 మంది ఉన్నట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. డాక్టరేట్ పొందిన హిమజకు కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కొమ్మినేని రవీంద్ర, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి.రంగబాబు అభినందించారు.

జిల్లాలో ముగ్గురికి కార్పొరేషన్ పదవులు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా గుంటూరుకు చెందిన జనసేన నాయకులు కళ్యాణం శివ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అత్యంత సన్నిహితులు, జనసేన పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ గా ఉన్న ఆయన నుపోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించారు. అలాగే పల్నాడు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా మాచర్ల కు చెందిన టిడిపి నాయకుడు చిరుమామిళ్ల మధుసూదన్ రావు ను నియమించారు. బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా సత్తెనపల్లి కి చెందిన సరికొండ ఆంజనేయ రాజును నియమించారు.

పీపీపీపై ముఖ్యమంత్రి వాదన సహేతుకం కాదు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు

పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల ఏర్పాటు ద్వారా 70 శాతం పేదలకు వైద్యం అందు బాటులో ఉంటుందని, ప్రభుత్వ నియంత్రణలోనే వైద్య కళాశాలలు పనిచేస్తాయని, నాణ్యమైన వైద్య విద్య, ఆధునిక వైద్యం అందుతుందని పేర్కొనడంపై ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.శనివారం రామన్నపేటలోని జనచైతన్య వేదిక హాల్లో మీడియా సమావేశంలో డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీపీపీ వైద్య కళాశాలల్లో ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపడుతుందా లేక ప్రైవేట్ యాజమాన్యమే చేపడుతుందా? ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అమలు అమలవుతాయా ? అనే విషయాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ఇటీవల సిఎం ఓ సమావేశంలో మాట్లాడుతూ వైద్యులను హాఫ్ నాలెడ్జ్ డాక్టర్లంటూ ఎద్దేవా చేశారని, నేడు పీపీపీ విధానంలో ప్రతిభ లేకపోయినా కేవలం 15శాతం మార్కులు మాత్రమే సాధించి కోట్లాది రూపాయలు వెచ్చించి మరీ వైద్య విద్యను అభ్యసించే వారి నుండి ఏ విధమైన సామర్థ్యాన్ని ఆశించవచ్చో చెప్పాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ వైద్య సంస్థలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టి రాజకీయ, ఆర్థిక లబ్ధి పొందాలని ప్రయత్నించడం తగదన్నారు. ఓవైపు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తూ, వందలాది మంది మహిళలకు ప్రసూతి సేవలను అందిస్తూ, వేల సంఖ్యలో వైద్య విద్యార్థులకు ఉచితంగా వైద్య విద్యను అందిస్తుంటే, అలాంటి ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్వీర్యం చేస్తూ పీపీపీ పేరుతో కార్పొరేట్ వైద్య సంస్థలకు కట్టబెడితే పేదలు అప్పులు పాలవుతారన్నారు. సమావేశంలో డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ పీపీపీ విధానంలో ప్రభుత్వమే 50 ఎకరాల స్థలం కేటాయించి, అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెబు తుం డగా కేవలం 50 శాతం సీట్లు మాత్రమే కన్వీనర్ కోటా కింద తీసుకోవడం ఎవరికి మేలు చేస్తుందో తెలపాలన్నారు. సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

కిట్స్‌లో స్వచ్ఛభారత్ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

విజయనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా శిబిరం రెండవ రోజున స్వచ్ఛభారత్, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి దేశమంతా ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, అందులో భాగంగా మా కళాశాల విద్యార్థులు మా ఊరిలో రోడ్లు శుభ్రపరచుట , పరిసరాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రజలకు వివరించారన్నారు. ప్లాస్టిక్ వాడకం అధికం అవటం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.చంద్రారెడ్డి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్, విద్యార్థులు

అమరావతి రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తి

వీక్షణం

రాజధాని అమరావతికి భూ సమీకరణ ద్వారా భూములు ఇచ్చిన రైతులు తమ సమస్యలను పరిష్కరించడం లేదని కుమిలిపోతున్నారు. రాజధాని ఏర్పడి 10 ఏళ్లు దాటినా ఇంత వరకు గ్రామాల అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.900 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్నా ఇందులో తమ భాగస్వామ్యం లేదని, తమ అవసరాలను గుర్తించకుండా ఇన్ని నిధులు ఎలా ఖర్చుపెడతారని రాజధాని గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 2014-19 మధ్య గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ఒక్కో గ్రామానికి రూ.25 లక్షలు ఖర్చు చేస్తున్నామని చెప్పినా ఇంత వరకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పడలేదు. కృష్ణానదికి పక్కనే ఉన్నా రాజధాని గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పదేళ్లుగా రాజధాని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేవు. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లో స్థానిక ఎన్నికలు జరగక 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రావడం లేదు. అయినా ప్రభుత్వం ఒక్క రోజు కూడా స్థానిక సంస్థల అభివృద్ధి గురించి చర్చించిన పరిస్థితి లేదు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో తమను ఇబ్బంది పెట్టిందని అందువల్ల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ రైతులు ప్రభుత్వానికి అనేక మార్లు విన్నవించారు. ఈమేరకు నాలుగు రోజుల క్రితం గుంటూరులో జరిగిన రాజధాని రైతుల ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర దాటినా రాజధాని రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని గ్రామాల్లో అసంతృప్తి పెరుగుతోంది. మంత్రి పి.నారాయణ, సిఆర్‌డిఏ అధికారులు తమను పట్టించుకోవడంలేదని వారు అసహనంతో ఉన్నారు. ఒకటి రెండు సార్లు కలిసినా చూద్దాం.. చేద్దాం అంటున్నారని రైతులు వాపోతున్నారు. సిఎం చంద్రబాబు నాయుడుతో కలవడానికి కూడా అవకాశం రావడం లేదంటున్నారు. సిఆర్‌డిఏ అధికారులు మమ్మల్ని కలవడానికి, సమస్యలు చెప్పడానికి అవకాశం ఇవ్వడం లేదని చెబుతున్నారు. సన్న, చిన్నకారు రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజధాని అభివృద్ధి ఎంత ముఖ్యమో.. రైతుల సమస్యలు పరిష్కరించడం అంతే ముఖ్యమేనని రైతులు వాదిస్తున్నారు. రాజధాని నిర్మాణంలో రైతులు భాగస్వామ్యు లను చేయాలంటున్నారు. గ్రామకంఠాల సమస్య, జరీబు భూముల సమస్య పట్టించు కోవడం లేదని, రాజధాని అభివృద్ధికాకుండానే ఇతర ప్రాంతాల్లో మలివిడత భూ సమీకరణకు పూనుకోవడంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. గ్రామ స్థాయిలో రైతు కమిటీలు అధికారులను కలిసిన పట్టించు కోవడం లేదని, సిఎం తమకు సానుకూలంగా ఉన్నా సిఆర్‌డిఏ అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజధానికి భూములు ఇచ్చింది అధికారులతో మాటలు పడటం కోసం కాదని వారు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ డే రోజు వెళ్లి అర్జీలు ఇస్తే చెత్త బుట్టలో పడేస్తున్నారని పలువురు రైతులు వాపోయారు. రాజధాని ఉద్యమంలో కేసులు పెట్టించుకున్నాం. వాటిని తొలగించలేదని ఆవేదనతో ఉన్నారు. ల్యాండ్ పూలింగ్ లో లేని భూముల్లో ప్లాట్లు కేటాయిస్తే వాటిని ఏం చేయాలని ప్రశ్నిస్తున్నారు. గ్రామాల్లో తాగునీరు, యుజిడి, వీధి దీపాలు, రహదారులు, డ్రయిన్లు, స్మశాన వాటికలు, కమ్యూనిటీహాల్స్, అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగింత, వాటికి సరిహద్దుల ఏర్పాటు, ఇతర సదుపాయాలపై గత 10 ఏళ్లుగా ప్రజల భాగస్వామ్యంతో పనులు జరగడం లేదు. రైతుల ఆరోపణలపై మంత్రి నారాయణ స్పందించారు. రైతుల కోసం సిఆర్‌డిఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు. లంక భూముల మార్పిడికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతి రావాలన్నారు. ఒకరిద్దరు రైతులు తమ కోరుకున్న చోటే ప్లాట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఒక్కరికి ప్లాట్లు కేటాయించే అవకాశం లేదన్నారు. రైతులతో ఎవరు అవహేళనగా మాట్లాడలేదని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ కంఠాలు, జరీబు భూములు జరీబు, లంక భూముల సమస్యలపై ప్రతిరోజు అధికారులతో చర్చలు జరుగుతున్నాయని చెబుతున్నా రైతుల్లో సంతృప్తి కన్పడం లేదు.

(ఎ.వి.డి.శర్మ)

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

యువజనోత్సవాల ప్రారంభంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

యువత విజ్ఞానం, నైపుణ్యంతో అవకాశాలను అందిపుచ్చుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. శనివారం స్థానిక బ్రాడీపేట, బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా యువజనోత్సవాలు - 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో గళ్లా మాధవి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోను పాల్గొనటం ద్వారా మనోవికాసాన్ని పొందుతారని అన్నారు. సమాజంలో స్త్రీ పురుషులకు సమాన అవకాశాలు ఉన్నాయని, ఇతర అంశాలపై డైవర్ట్ కాకుండా కష్టపడి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. మహిళలు, బలహీన వర్గాలకు సమాన హక్కుల కోసం, సాంఘిక దురాచారాలను అరికట్టడానికి కృషిచేసిన త్యాగమూర్తులు నిజమైన హీరోలని, వారిని ఆదర్శంగా తీసుకొని యువత స్ఫూర్తి పొందాలన్నారు. యువతీ యువకులు జిల్లా యువజన ఉత్సవాల్లో ఉత్తమమైన ప్రతిభ కనబరిచి డివిజన్, రాష్ట్ర స్థాయిలోనూ రాణించి విజయం సాధించాలని ఆకాంక్షించారు.జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి మాట్లాడుతూ ఏ రంగంలో ఆసక్తి ఉందో గుర్తించి, కష్టపడి కృషి చేస్తే ఆ రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. స్టెప్ ఇన్‌చార్జి సిఇఒ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా భారత దేశంలో యువత ఉందని, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కౌసల్య, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సుధాకర్, స్టెప్ మేనేజర్ రాధిక, వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు, యువతీ, యువకులు పాల్గొన్నారు. సభ అనంతరం జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో సాంస్కృతిక విజ్ఞాన వైజ్ఞానిక అంశాలపై పోటీ నిర్వహించారు.

దేశానికి బలమైన స్తంభాలుగా ఎదగాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ్‌చక్రవర్తి

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, దేశానికి బలమైన స్తంభాలుగా ఎదగాలని గుంటూరు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. సంవిధాన దివాస్ సందర్భంగా 'రాజ్యాంగ వారోత్సవాలలో' భాగంగా వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలోని నల్సా పథకాలపై న్యూమాడ్యూల్ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసంఘటితరంగ కార్మికుల హక్కులు, డ్రగ్ దుర్వినియోగ నివారణ, మోటార్ వాహనాల చట్టం-1988, యాంటీ ర్యాగింగ్ వంటి సామాజిక, న్యాయసంబంధిత కీలక అంశాలపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాయి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ చట్టాల మీద ప్రతి పౌరుడికి అవగాహన ఉండటం అత్యంత ముఖ్యమన్నారు.చట్టాలను తెలుసుకోవడం వల్లే తమ హక్కులు-బాధ్యతలు ఏమిటో ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోగలరని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయసేవలు అందించే బాధ్యతను లీగల్ సర్వీసెస్ అథారిటీ అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తోందని, ఎవరూ న్యాయ సేవలకు దూరం కావొద్దు అని తెలిపారు. గుంటూరు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కమ్ సివిల్ జడ్జి సయ్యద్ జియావుద్దీన్ మాట్లాడుతూ జనసామాన్యానికి ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, మహిళల, పిల్లల రక్షణ పథకాల గురించి సమగ్రంగా వివరించారు. సామాన్య ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండేందుకు న్యాయ సేవల అథారిటీ చేపడుతున్న సేవలను వివరించారు.గుంటూరు మొదటి అడిషనల్ సివిల్ జడ్జి వై.గోపాలకృష్ణ మాట్లాడుతూ డ్రగ్ దుర్వినియోగం ప్రభావం గురించి అవగాహన కల్పించారు. గుంటూరు కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, కార్మిక చట్టాల గురించి మాట్లాడారు. అనంతరం మహిళా కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులను, పురుషులకు హెల్మెట్లను, వివిధ పోటీలలో, కళాశాలల్లో నిర్వహించిన పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటోలను అందజేశారు.